**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.23-01-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1551- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సి.వి.ఆర్ కమర్షియల్ కాంప్లెక్సు షాపింగ్ బ్లాకు నందలి 34 షాపులకు లీజు కాలము ది.18-05-2012లో పూర్తి అయిన కారణముగా జి.ఓ.యం.యస్. నెం.120, ది.31-03-2011 ననుసరించి అద్దెపెంపుదల మార్కెట్ విలువ ఆధారముగా కానీ 33 1/3% పెంపుదల కానీ వీటిలో ఏది హెచ్చుగా ఉన్నట్లయిన సదరు రేటు ప్రకారము పెంపుదల చేయు విషయముపై ప్రతిపాదన స్థాయీ సంఘము వారి ముందుంచగా తీర్మానము నెం.940, ది.12-06-2012 ద్వారా మార్కెట్ విలువ అధికముగా ఉన్న కారణముగా మార్కెట్ విలువ రూ.25/-లు (చ.అ.నకు) ఆధారముగా అద్దె పెంపుదల చేయుచూ లీజుకాలమును మరియొక 3 సం.లకు అనగా ది.19-05-2012 నుండి 18-05-2015 వరకు పొడిగించుటకు తీర్మానించినారు.

ఆర్.సి.ఎన్3-6460/2001 ది.14-06-2013 ఉత్తర్వుల ద్వారా సంబంధిత లీజుదారుడైన శ్రీ ఎ.శ్రీరామ్ గారికి అద్దె పెంపుదలపై, లీజు కాలమును పొడిగించిన విషయమును మరియు షాపులు మొదటిసారి కేటాయించిన తేది నుండి 12 సం.ల వరకు మాత్రమే లీజుకు కేటాయించబడుననియూ తదుపరి లీజుకాలము పొడిగించబడదు అని తెలియపరచగా, ది.25-06-2012 గల అర్జీద్వారా సంబంధిత షాపుల లీజుదారుడు తన షాపులకు అద్దె పెంపుదల చ.అ.నకు రూ.25/-లు కాకుండా 33 1/3% మాత్రమే పెంపుదల చేయవలయును అని కోరినారు. సదరు అర్జీపై లీజుదారుని స్థాయీ సంఘము వారి తీర్మానము ననుసరించి అద్దెను చెల్లించవలసినదిగా ది.30-08-2012న ఎండార్సుమెంటు ద్వారా ఆ తదుపరి ఆర్.సి.ఎన్3-6461/01, ది.04-01-2013 గల ఉత్తర్వులు ద్వారాను తెలియపరచడమైనది.

ఆ తదుపరి లీజుదారుని అభ్యర్ధనను శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు గారు, యం.యల్.ఎ., విజయవాడ, పడమర మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మంత్రివర్యులకు పంపిన లేఖపై, ప్రభుత్వము మెమో నెం.831/J1/2013, తేది.16-03-2013 ద్వారా ది.19-03-2013న పర్సనల్ హియరింగ్‌కు హాజరవ్వలసినదిగా కమీషనరు గారిని ఆహ్వానించి, పర్సనల్ హియరింగ్ అయిన తదుపరి ప్రభుత్వము మెమో నెం.831/J1/2013, తేది.28-03-2013 ద్వారా సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సు లీజు అంశము జి.ఓ.యం.యస్. నెం.56, యం.ఎ & యు.డి (జె) డిపార్టుమెంటు ది.05-02-2011 ప్రకారము అమలుపరచవలసినదిగా ఆదేశించుచూ ఆ విధముగా చర్యలు తీసుకొని Action Taken Report ప్రభుత్వమునకు తెలియపరచవలసినదిగా కోరినారు.

అందుపై స్థాయి సంఘము వారి దృష్టికి ఈ క్రింది సమాచారమును తీసుకొనిరావడమైనది. ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ. నెం.56నకు అనుబంధముగా జి.ఓ.యం.యస్. నెం.193ను జారీ చేసియున్నారు. సదరు జి.ఓ ప్రకారము గుడ్‌విల్ మొత్తమును చెల్లించని షాపుల వారికి మాత్రమే జి.ఓ. నెం.56 వర్తించునని తెలియజేసియున్నారు.

కానీ సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు నందలి 34 షాపులను శ్రీ ఎ.శ్రీరామ్ లీజుదారునకు జి.ఓ.యం.యస్. నెం.535, ది.08-07-98 ననుసరించి గుడ్‌విల్ ఆక్షన్ ద్వారా 2002 నందు రూ.3,00,000/-లు గుడ్‌విల్ మొత్తముగా చెల్లించినందున కేటాయింపు చేయబడిన కారణముగా సదరు షాపుల లీజు అనునది

12 సం.ల మాత్రమేననియూ మరియు లీజు పొడిగింపు సమయమున అద్దెను ప్రస్తుత అద్దెపైన 33 1/3% మాత్రమే పెంపుదల చేయవలసి ఉండును. శ్రీ ఎ.శ్రీరామ్ గార్కి లీజు 12 సం.ముల లీజు కాలము ది.18-05-2015తో పూర్తియగును.

కావున సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు నందలి శ్రీ ఎ.రామ్ లీజుదారుని 34 షాపులకు జతపరచబడిన స్టేట్‌మెంటులో చూపిన విధముగా షాపుల లీజును ది.19-05-2012 నుండి 18-05-2015 వరకు 12 సం.ముల లీజు కాలములో చివరి 3 సం.ల కాలమునకు పొడిగించుచూ జి.ఓ.యం.యస్. నెం.535, ది.08-07-1998 మరియు జి.ఓ.యం.యస్. నెం.791, యం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్, ది.01-07-2002ల ననుసరించి ది.18-05-2012 నాటి అద్దెపైన 33 1/3% అద్దెను పెంపుదల చేయుటకుగాను మరియు సదరు లీజును ది.18-05-2015 తరువాత పొడిగించుటకు వీలులేదని తెలియజేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎన్3-6460/2001)

2/1552- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పాత కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని 7 షాపులను (షాపు నెం.SB40,41,42,43,44A, 44B & 45) ఒకే షాపుగా (7SH) శ్రీ టి.సుధాకర్ గారికి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.93, తేది.23-12-2010 ద్వారా ది.02-12-2010 నుండి 3 సం.ల కాలమునకు లీజుకు కేటాయించబడినది. సదరు షాపు యొక్క లీజుకాలము ది.01-12-2013 నాటికి పూర్తి అయినది.

పై తెలిపిన షాపును మొదటిసారిగా శ్రీ టి.సుధాకర్ గారికి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా రూ.1,80,000/-లు గుడ్‌విల్ వసూలు చేయబడి నెలసరి అద్దెగా రూ.25,000/-లుగా నిర్ణయించబడి కేటాయించుట జరిగినది.

ప్రభుత్వ ఉత్తర్వుల నెం.535 మరియు 791ల ప్రకారము గుడ్ విల్ వసూలు చేయబడిన షాపులకు ప్రతి 3 సం.లకు 33 1/3% అద్దె పెంపుదలతో లీజుకాలము పొడిగించు అవకాశము కలదు.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా పాత కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని షాపు నెం.7SH యొక్క లీజుకాలమును పొడిగించవచ్చును. మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సును కూడా లీజుదారుని నుండి వసూలు చేయవచ్చును.

| Shop No | Plinth Area (in Sq.ft) | Name of the Lessee | Lease Expiry Date | Present Rent Rs. | 33 1/3% Rent Enhanced Rs/- | Total Rent Rs. | Lease Period to be extended |
|---|---|---|---|---|---|---|---|
| 7SH | 2775 | Sri T. Sudhakar | 01-12-2013 | 25,000/- | 8,333/- | 33,333/- | 02-12-2013 to 01-12-2016 |

కావున పాత కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని షాపు నెం.7SH యొక్క లీజుకాలము మరియొక 3 సంవత్సరముల కాలమునకు ప్రస్తుత అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేయుచూ లీజు పొడిగించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.ఎన్1-151855/2010)

3/1553- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యం.కె బేగ్ ఓల్డ్ పైప్పు కాంప్లెక్సు యొక్క నిర్మాణము 1993లో పూర్తి అయినది. సదరు నిర్మాణమునకు అగు ఖర్చు ఓల్డ్ పైప్పు & మిషనరీ మర్చెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు రూ.5,14,000/-లు ఆర్థిక సహకారము అందించియున్నారు.

తదుపరి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.868, తేది.22-03-1993 మరియు తీర్మానము నెం.1063, తేది.14-06-93 ననుసరించి సదరు కాంప్లెక్సులోని 66 షాపులను ఓల్డ్ పైప్పు & మిషనరీ మర్చెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారి సభ్యులకు వారు సూచించిన విధముగా ఒక్కొక్క షాపునకు నెలకు రూ.250/-లు చొప్పున అద్దె చెల్లించు పద్ధతిపై ది.01-04-1993 నుండి 3 సం.ల కాలమునకు లీజుకు కేటాయించియున్నారు.

తదుపరి ప్రతి 3 సం.లకు 33 1/3% చొప్పున అద్దె పెంపుదల చేయుచూ లీజుకాలమును పొడిగించుట జరిగినది. చివరిసారిగా లీజుకాలము ది.01-04-2008 నుండి 31-03-2011 నాటికి పూర్తి అయినది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.408, తేది.14-06-2011 ననుసరించి 12 సం.ల లీజుకాలము పైబడిన షాపులకు వేలము నిర్వహించవలసినదిగా తీర్మానించినందున ది.31-03-2011 తదుపరి లీజుకాలము పొడిగించియుండలేదు. అప్పటికి పూర్తి లీజుకాలము 19 సం.లు పూర్తి అయినది.

ఈ కాంప్లెక్సులోని లీజుదారుల నుండి ఎటువంటి గుడ్‌విల్ మొత్తములను వసూలు చేయక నిర్మాణమునకు అయిన ఖర్చు ఓల్డ్ పైప్పు & మిషనరీ మర్చెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు చెల్లించినందున బహిరంగ వేలము నిర్వహించకుండా సదరు అసోషియేషన్ సభ్యులకు షాపులను కేటాయించుట జరిగినది.

ప్రస్తుతము సదరు కాంప్లెక్సులోని 66 షాపులకు ది.01-04-2011 నుండి 31-03-2014 వరకు తదుపరి 01-04-2014 నుండి 31-03-2017 వరకు లీజుకాలమును పొడిగించిన యెడల మొత్తము లీజుకాలము 25 సం.లు పూర్తి అగును.

66 షాపులకు లీజుకాలము ది.01-04-2011 నుండి పొడిగించుటకు అద్దె పెంపుదల నిమిత్తం సబ్-రిజిస్ట్రార్ విలువలను పరిగణలోనికి తీసుకొనుటకు సదరు నిర్మాణమునకు అయిన ఖర్చు అసోషియేషన్ వారే భరించినందున మరియు 2011 సం.ము నాటి ప్రైవేటు మార్కెట్ విలువ చ.అ.నకు రూ.15.41 పైసలుగా మాత్రమే కలదు. కావున ప్రస్తుతము సదరు షాపులకు అద్దె విలువ చ.అ.నకు రూ.43.95 పైసలుగా ఉన్నందున సదరు షాపులకు అద్దె 33 1/3% మాత్రమే పెంపుదల చేయవచ్చును.

కావున ఈ కాంప్లెక్సులోని 66 షాపులకు లీజుకాలమును ది.01-04-2011 నుండి 31-03-2014 వరకు తదుపరి 01-04-2014 నుండి 31-03-2017 వరకు 33 1/3% అద్దె పెంపుదలతో జతపరచబడిన స్టేట్‌మెంటులో చూపిన విధముగా లీజును పొడిగించి తదుపరి సదరు షాపులను ఖాళీ చేయించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎన్1-3312/93)

4/1554- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులో మెట్ల క్రింద భాగములో గల 3 ఖాళీ స్థలములను ఈ క్రింది తెలిపిన వారికి రూ.50,000/-లు గుడ్‌విల్ చెల్లింపు పై మరియు నెలసరి అద్దె రూ.1,400/-లుగా నిర్ణయించి ది.01-01-2010 నుండి 31-12-2012 వరకు కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.202, తేది.12-01-2011 నందు ఆమోదించియున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల నెం.535 మరియు 791ల ప్రకారము గుడ్ విల్ వసూలు చేయబడిన షాపులకు ప్రతి 3 సం.లకు 33 1/3% అద్దె పెంపుదలతో లీజుకాలము 12 సం.ల వరకు పొడిగించు అవకాశము కలదు.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులో మెట్ల క్రింద భాగములో గల 3 ఖాళీ స్థలముల యొక్క లీజుకాలమును పొడిగించవచ్చును. మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సును కూడా లీజుదారుల నుండి వసూలు చేయవచ్చును.

| Sl. No | Plinth Area (in Sq.ft) | Name of the Lessee | Present lease expired | Present Rent Rs. | 33 1/3% Rent Enhanced Rs/- | Total Rent Rs. | Lease Period to be extended |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 82.88 | Smt P.Madhavi | 01-01-2010 to 31-12-2012 | 1,400/- | 467/- | 1,867/- | 01-01-2013 to 31-12-2015 |
| 2 | 51.8 | Sri Paidi Venkata Kumar | 01-01-2010 to 31-12-2012 | 1,400/- | 467/- | 1,867/- | 01-01-2013 to 31-12-2015 |
| 3 | 79.04 | Sri Challa Rama Rao | 01-01-2010 to 31-12-2012 | 1,400/- | 467/- | 1,867/- | 01-01-2013 to 31-12-2015 |

కావున వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులో మెట్ల క్రింద భాగములో గల 3 ఖాళీ స్థలములను పై తెలిపిన వారికి మరియొక 3 సంవత్సరముల కాలమునకు ప్రస్తుత అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేయుచూ లీజు పొడిగించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.ఎన్1-102221/2014)

5/1555- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, గాంధినగర్‌లో గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావుగారికి ది.14-7-2008 నుండి 13-7-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.116 , తేది.26-6-2008 ప్రకారము సంవత్సరమునకు లీజు సొమ్ము రూ.7,03,000/-లు చెల్లించు పద్ధతిపై రోజుకు రూ.5,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు యివ్వబడినది.

ది.25-6-2011 తేది గల తన అర్జీలో శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది. !3-7-2011 తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్‌సింగ్ నగర్‌లో గల గాంధినగర్‌లో గల కందుకూరి కళ్యాణమండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి లీజు కాలము పొడిగింపు విషయమై స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.484, తేది:8-9-2011 నందు బహిరంగ వేలము ద్వారా భర్తీ చేయుటకు

నిర్ణయించుచూ ఆమోదించడమైనది. ఈ లీజుదారునకు సదరు కళ్యాణమండపమును లీజు కిచ్చిన కాలము 6 సంవత్సరముల పూర్తి అయినది. ఈ తీర్మానముపై సదరు లీజుదారుడు హైకోర్టుకు వెళ్లగా కోర్టువారు W.P.No.26286/2011, dt.20-9-2011 ద్వారా ఇన్‌టిరియమ్ ఆర్డర్ తేది 20-9-2011 నందు తదుపరి ఆదేశములు యిచ్చు వరకు సదరు కళ్యాణ మండపమును లీజుకు కేటాయించుటకు బహిరంగ వేలమును నిర్వహించరాదనియూ, లీజుదారుని ప్రస్తుత అద్దెపై 33 1/3% లీజు మొత్తము పెంపుదల చేసి చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు కళ్యాణమండపము విస్తీర్ణం 5,708 చ.అ. చదరపు అడుగుకు రూ.165.81పై. చొప్పున సంవత్సరమునకు రూ.9,46,500/-లు చొప్పున చెల్లించవలసియున్నది. అదేవిధముగా లీజుదారుడు చెల్లించియున్నారు. సదరు వివరములు ఈ క్రింద చూపబడినవి :

| Name of the Lessee and leased place | Present Lessee Lease start date | No.of years completed by present lessee | After completion of 12 years the No.of years continued by the present lessee | Lease ended date | Presnt lease amount Rs. | 33 1/3% lease enhanced Rs. | Lease amount to be collected for one year Rs. |
|---|---|---|---|---|---|---|---|
| Sri A. Poornachandra Rao Kandukuri Kalyanamandapsm Gandhinagar. | 14-7-2008 | 6 Years | NIL | 13-7-2011 | 7,03,000/- | 2,43,500 | 9,46,500 |

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.పూర్ణచంద్రరావు గారికి కందుకూరి కళ్యాణమండపము, గాంధీనగర్ నిర్వహించుకొనుటకు లీజు కాలము ది.14-7-2008 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజు కాలము మరియొక 3 సంవత్సరములకు అనగా ది.14-7-2011 నుండి 13-7-2014 వరకు పెంచుచూ, కోర్టువారి ఆదేశములు పరిగణలోకి తీసుకొనుచు కమీషనరుగారు ది 8-5-2013 లీజుదారునితో సమావేశము ఏర్పాటుచేసి ఆ సమావేశములో ప్రస్తుతము ఉన్న లీజు మొత్తముపై 33 1/3% పెంచుటకు లీజుదారుడు అంగీకరించి నందున సంవత్సరమునకు రూ.9,46,500/-లు చొప్పున లీజు మొత్తము చెల్లించు పద్ధతిపై లీజుదారునికి సదరు కళ్యాణమండపము లీజును కొనసాగించుచూ ఆఫీసువారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా (Ratify) స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-22184/2002)

6/1556- గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.(1) G.O.Rt.No.3115 Fin. (Expr. MA&UD), dt.27-07-2013, (2) G.O.Rt.No.1339 MA&UD (Budget-2), dt.30-08-2013 మరియు మెమో నెం.2062/బడ్జెట్-2/2013/MA, dt.30-08-2013 ప్రకారము 2013-14 అర్థ సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థకు స్టేట్ ఫైనాన్స్ కమీషన్ క్రింద రూ.400.00 లక్షలు గ్రాంటు కేటాయించుట జరిగినది. సదరు మొత్తమునకు ప్రభుత్వము పరిపాలనా మంజూరు యిచ్చి మరియు నిధుల విడుదల చేయుట జరిగినది. సదరు మంజూరు కాబడిన గ్రాంటు నుండి పట్టణ స్థానిక సంస్థలలో అభివృద్ధి పనులు చేపట్టవలసినదిగా ఆదేశించినారు.

కావున మంజూరు కాబడిన నిధుల నుండి విజయవాడ పశ్చిమ నియోజక వర్గములోని 28వ డివిజన్ నందు "టెలిఫోన్ కాలనీ మరియు పోలీసు కాలనీ" నందు తారు రోడ్లు వేయుటకు అంచనా రూ.27.90 లక్షలతో ప్రతిపాదించడమైనది. సదరు పనిని త్వరితగతిన

చేపట్టవలసివున్నందున స్థాయీ సంఘము వారి ఆమోదమునకు లోబడి స్పెషల్ ఆఫీసరు గారు ముందస్తుగా ఇచ్చిన పరిపాలన మంజూరును రాటిఫికేషన్ కోరడమైనది.
(ఆర్.సి.ఇ6-100689/2014)

7/1557- శ్రీ జె.రమేష్ సింగ్ గారు ది.29-07-2013న గల వారి అర్జీలో ది.8-04-2013న ఆర్.సి. జి9-బి.ఎ.నెం.810/2013 ద్వారా ప్లాను పొందియున్నాననియూ అయితే బిల్డింగ్ ప్లాను సమర్పించునాటికి 10 శాతము ఓపెన్ స్పేస్ కాస్టుగా చెల్లించియున్నాననియూ, కానీ వారి ప్రాంతమునకు 10 శాతము ఓపెన్ స్పేస్ కాస్టు అవసరము లేదని తెలిసినది, కావున 10% ఫీజును తిరిగి వెనుకకు యివ్వవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై అర్జీదారుడు ది.30-3-2013న సమర్పించిన ఆర్.సి.జి9-బి.ఎ.నెం.810/2013 గల ఫైలును పరిశీలించగా అర్జీదారుడు అయిన శ్రీ జె.రమేష్ సింగ్ గారు ఈ క్రింద తెలిపిన విధముగా ఫీజులను చలానా నెం.6787 ద్వారా ది.30-03-2013న చెల్లించినారు.

| వివరములు | చెల్లించిన మొత్తము రూ.లలో |
|---|---|
| వి.యం.సి. చార్జీలు | 20,850-00 |
| ఉడా ఛార్జీలు | 14,000-00 |
| ట్రీ గార్డ్సు | 800-00 |
| పోస్టల్ చార్జీలు | 100-00 |
| నో-డ్యూస్ చార్జీలు | 30-00 |
| వెంటిలేటర్స్, విండోస్ మరియు డోర్స్ చార్జీలు | 2,475-00 |
| ఎస్.ఎ.పి. చార్జీలు | 2,037-00 |
| యు.జి.డి. చార్జీలు | 7,525-00 |
| టాపు చార్జీలు | 5,525-00 |
| ఎక్స్‌ట్రా బెటర్‌మెంట్ చార్జీలు | 905-00 |
| బెటర్‌మెంట్ చార్జీలు | 22,625-00 |
| 10 శాతము ఓపెన్ స్పేస్ చార్జీలు | 2,71,350-00 |
| **మొత్తము రూ.** | **3,48,222-00** |

కౌన్సిల్ అజెండాలోని 60/60వ అంశము ది.31-05-2002న వాయిదా వేయబడి తిరిగి ది.27-06-2002న ప్రవేశపెట్టబడిన కౌన్సిల్ తీర్మానము నెం.77కు సంబంధించి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని ప్రాంతములలో మాత్రమే బెటర్‌మెంట్ చార్జీలు, 10 శాతము ఓపెన్ స్పేస్ కాస్టు వసూలు చేయుట జరుగుచున్నదని అయితే అర్జీదారుడు భవన నిర్మాణము చేయుచున్న ప్రాంతము సదరు జాబితాలో లేదనియూ, ఇందుపై సదరు 10 శాతము ఓపెన్ స్పేస్ కాస్టు మొత్తము రూ.2,71,350/-ల నుండి 10 శాతము సర్వీసు చార్జీలు రూ.27,135/-లు పోను మిగిలిన మొత్తము రూ.2,44,215/-లను అర్జీదారునికి తిరిగి వాపసు యిచ్చు విషయములో స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి9-140579/2013)

8/1558- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వాహనముల డిపో (Vehicle Depot) యందు 58 మంది డ్రైవర్లు మరియు 50 మంది క్లీనర్లు ఒక అసోసియేషన్‌గా ఏర్పడి కాంట్రాక్టు పద్ధతిపై వాహనములు నడుపుట మరియు వాహనములపై క్లీనర్లుగా పనిచేయడం జరుగుచున్నది. సదరు డ్రైవర్లు మరియు క్లీనర్లను ప్రతి ఆరు నెలలకొకసారి కాంట్రాక్టు పొడిగించుచూ ది.1-1-2012 నుండి కొనసాగించడం జరుగుచున్నది. వారి యొక్క కాల పరిమితి ది.30-09-2013తో ముగించబడినది. వారియొక్క సర్వీసులు అత్యవసరము గనుక మరల తిరిగి ది.1-10-2013 నుండి ది.31-12-2013 వరకు మరల ది.1-1-2014 నుండి ది.31-3-2014 వరకు పొడిగించడమైనది.

కనీస వేతనముల చట్టము క్రింద డ్రైవరునకు నెలకు ఒక్కొక్కరికి రూ.8000/- చొప్పున మరియు క్లీనరునకు రూ.6700/- చొప్పున ESI & EPF తో కలిపి చెల్లించడము జరుగుచున్నది.

కావున ది.1-1-2013 నుండి ది.30-09-2013 (9) నెలలకు అయిన ఖర్చు రూ.50,15,214/- మంజూరు చేయవలసినదిగాను మరియు ది.1-10-2013 నుండి ది.31-3-2014 వరకు (6) నెలలకుగాను అగు ఖర్చు రూ.33,43,476/- మంజూరు చేయవలసినదిగాను మరియు సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధము (రాటిఫై) చేయవలసినదిగా కూడా కోరుచున్న స్థాయీ సంఘము వారి ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F13-152909/2011)

9/1559- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ విభాగముల యందు సుమారుగా 4500 మంది డ్వాక్వా/సియంఇవై మరియు ఔట్ సోర్సింగ్ విధానము ద్వారా విధులు నిర్వహించుచున్నారు. గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం. 333, తేది.7-3-2011 ప్రకారము కనీస వేతనము రూ. 6700/- మరియు వారి వేతనము నుండి ఎంప్లాయీ వాటా క్రింద 1.75% ESI, 12% EPF మరియు ఎంప్లాయర్ వాటా క్రింద 4.75% ESI, 13.61% EPF కలిపి చెల్లించవలసియున్నది. మినహాయించిన ESI, EPF లను ప్రతి నెలా సంబంధిత డిపార్టుమెంట్సుకు విధిగా చెల్లించవలసిన అవసరమున్నది. ఎవ్వరైనా వర్కరు ప్రమాద వశాత్తు మరణము సంభవించినా లేదా ప్రమాదానికి గుర్రైనా, వారికి ESI & EPF శాఖల నుండి రావలసిన మట్టి ఖర్చులు మరియు యితర బెనిఫిట్స్‌ను ఏర్పాటు చేయవలసినది అవసరమున్నది. సదరు వర్కర్ల నుండి మినహాయించిన ESI, EPF లను సంబంధిత శాఖలకు సకాలములో చెల్లించడము, వాటిపై రిటర్న్సు (Returns) ను దాఖలు చేయవలసిన అవసరమున్నది. సంబంధిత పనులను సమర్ధవంతముగా మరియు సకాలములో నిర్వహించుటకు గాను M/s.VK Software solutions, Hyderabad వారికి పనులను అప్పగించడమైనది. సదరు సంస్థ వారు పైన తెలిపిన పనులను ది.1-4-2012 నుండి నిర్వహించడం జరుగుచున్నది. 2012-13 సం.నకు గాను రిటర్న్సు వగైరాలు దాఖలు చేయడము జరిగినది. కావున సదరు సంస్థ వారికి పనిని అప్పగించిన విషయములో ఆఫీసు వారు తీసుకున్న వారి చర్యను క్రమబద్ధము (రాటిఫై) చేయవలసినదిగా కోరుచున్న స్థాయీ సంఘము వారి ఆఫీసు సూచన చదవడమైనది. (Rc. B28-40765/2013)

10/1560- శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు, యం.ఎల్.ఎ., పశ్చిమ నియోజకవర్గము వారు అసెస్మెంట్ నెం.6271 గల ఆస్థి విశ్వ కల్యాణకాలి భవన్ అనగా వరల్డ్ స్పిర్చువల్ ట్రస్ట్ (ప్రజాపిత బ్రహ్మకూమారి సమాజము) వారికి చెందినదనియూ మరియు భవనమునందు దేవునికి సంభందించి భజనలు, సత్సంగములు జరుగుననియూ సదరు భవనమును కమర్షియల్ మరియు నివాసమునకు గాని ఉపయోగించుట లేదు అనియు, కనుక ఇంటి పన్ను పూర్తిగా మినహయింపు ఇవ్వలసినదిగా కోరినారు.

అందుపై సదరు భవనము పరిశీలించగా, సదరు భవనము వరల్డ్ స్పిర్చువల్ ట్రస్ట్ ఆధీనములో కలదు. సదరు ట్రస్ట్ ప్రజాపిత బ్రహ్మకూమారి వారి అనుభందసంస్థ అయివున్నది మరియు వారు సదరు ట్రస్ట్‌కు సంబందించిన Bye Laws మరియు Income Tax Exemption ఇచ్చిన చార్టర్ అకౌంటెంట్ గారి లేఖ సమర్పించినారు. తదుపరి సదరు భవనము నేల, మొదటి, రెండు మరియు మూడు అంతస్థులుగా ఉన్నది. మూడవ అంతస్థు నందు ఒక రూము కలదు. క్రింద అంతస్తునందు నన్స్ మిగిలిన అంతస్థులందు భజనలు, సత్సంగములు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమములు జరుగుచున్నవి మరియు సదరు భవనమునందు ఎటువంటి వ్యాపార సంబందిత కార్యకలాపములు జరుగుటలేదు.

కనుక హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు సెక్షన్ 202 (1) (b) ప్రకారము సదరు భవనము మొత్తము ఆద్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగించబడుచున్నందున, హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు సెక్షన్ 202 (1) (b) ప్రకారము జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చును.

కనుక అసెస్మెంట్ నెం.6271 గల ఆస్థి నందు ఆద్యాత్మిక కార్యక్రమములకు వినియోగించుచున్నందున ది.1-10-2013 నుండి జనరల్ టాక్స్ రు.3,584/-లు మినహాయించుచూ, మిగిలిన సర్వీసు చార్జీలు రు.4,617/- చెల్లించుటకుగాను తగు నిర్ణయము కోరకు స్థాయీ సంఘము వారి ముందు వుంచిన ఆఫీసు సూచనను చదవట్మైనది. (అర్.సి.ఎ14-133351/2013)

11/1561- శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, రిటైర్డు హెల్పర్ (PPO No.3053) గారు తన అర్జీ నందు ది.25-03-2013 నుండి ది.01-04-2013 వరకు "CAD-Acute Coronary Syndrome" ట్రీట్మెంటు నిమిత్తము ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.44,032/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.862/MR/G6-II/13, Dt.06-12-2013 నందు శ్రీ ఎ.వెంకటేశ్వరరావు, రిటైర్డు హెల్పర్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.35,837/-ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, H.M. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.35,837/-లను (ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ ఎ.వెంకటేశ్వరరావు, రిటైర్డు హెల్పర్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-135379/2013).

12/1562- శ్రీమతి జి. జయలక్ష్మి, భర్త: లేటు జి. ప్రకాశరావు, ఫ్యామిలీ పెన్షనరు (PPO No.1157) గారు ది.22-10-2013 నుండి ది.25-10-2013 వరకు "T2DM, HTN, LRT1 with sepsis, hypotension" ట్రీట్మెంటు నిమిత్తము ఆంధ్రా ఆసుపత్రి, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి ట్రీట్మెంటు చేయించుకున్నారు. సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.33,361/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.5316/MR/G6-II/13, Dt.19-12-2013 నందు శ్రీమతి జి. జయలక్ష్మి, భర్త: లేటు జి. ప్రకాశరావు, ఫ్యామిలీ పెన్షనరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.26,386/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, H.M. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.26,386/-లను (ఇరవై ఆరు వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి జి. జయలక్ష్మి, భర్త: లేటు: జి. ప్రకాశరావు, ఫ్యామిలీ పెన్షనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-154725 / 2013).

13/1563- శ్రీ కె. ప్రసాద్, ఆఫీసు సబార్డినేట్ వారు ది.25-07-2013న గల అర్జీ నందు వారికి ఎడమ కన్ను కేటరాక్టు ఆపరేషను చేయించుకొన్నాననియు అందు నిమిత్తము చైతన్య కంటి ఆసుపత్రి, విజయవాడ నందు ది.06-07-2013 నుండి ది.07-07-2013 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.14,000/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.5088/MR/G6II/13, Dt.05-12-2013 నందు శ్రీ కె.ప్రసాద్, ఆఫీసు సబార్డినేట్‌కు రూ.8,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిపార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,000/-లను (ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె. ప్రసాద్, ఆఫీసు సబార్డినేట్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C7-139858/2013).

14/1564- శ్రీ సిహెచ్. శివరామి రెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.01-01-2013 నుండి ది.15-07-2013 వరకు "Heart" ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ఔట్ పేషంటుగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.7.682/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.940/MR/G6/II/13, Dt.06-12-2013 నందు శ్రీ సిహెచ్. శివరామి రెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.7,682/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, H.M. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.జి.హెచ్.యస్. ప్యాకేజ్ నిమ్స్, స్విమ్స్, తిరుపతి రికగ్నైజ్‌డ్ వైడ్ జి.ఓ. నెం.403 / H.M & F.W. (K) డిపార్టుమెంట్, తేది: 26-01-1993ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.7,682/-లను (ఏడు వేల ఆరు వందల యనబది రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-114054 / 2013).

15/1565- శ్రీ ఎన్. నాగరాజు, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి ఎన్. సత్యవతి ది.17-07-2013 నుండి ది.21-07-2013 వరకు "Laparoscopic Hysterectomy operation due to Fibroid Uterus" ట్రీట్‌మెంటు నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్, విజయవాడ నందు ఔట్ ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.33,308/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.5214/MR/G6-II/13, Dt.12-12-2013 నందు శ్రీ ఎన్.నాగరాజు, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.33,308/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, H.M. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.33,308/-లను (ముప్పై మూడు వేల మూడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎన్.నాగరాజు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-151509 / 2013).

16/1566- శ్రీ కె.వి. సత్యనారాయణ, సూపరింటెండెంటు ది.03-06-2013న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి కె.నాగమణి "Carcinoma Sigmoid Colon" చికిత్స నిమిత్తము ఓమెగా హాస్పటల్, యం.ఎల్.ఏ. కాలనీ, హైదరాబాదు నందు ది.11-04-2013 నుండి ది.25-05-2013 వరకు ఇన్‌పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.97,301/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ నెంబర్లు: 857 to 860/MR/G6/11, Dt.06-12-2013 నందు శ్రీ కె.వి. సత్యనారాయణ, సూపరింటెండెంటుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.92,904/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.92,904/-లను (తొంభై రెండు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.వి. సత్యనారాయణ, సూపరింటెండెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-129257/2013).

17/1567- శ్రీ డి. వెంకట రెడ్డి, రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరు తన అర్జీ నందు వారి భార్య అయిన శ్రీమతి డి.వి.సుబ్బమ్మ గారికి ది.22-10-2013 నుండి ది.24-10-2013 వరకు “Pyrexia, Virual Fever, Diabetes Mellitus” ట్రీట్‌మెంటు నిమిత్తము డా. రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ (ప్రై) లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు

మొత్తము రూ.7,801/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.5294/MR/G6-II/13, Dt.19-12-2013 నందు శ్రీ డి. వెంకట రెడ్డి, రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.5,621/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, H.M. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.5,621/-లను (ఐదు వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ డి. వెంకట రెడ్డి, రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-133676/2013).

18/1568- శ్రీ యం.సుబ్రమణ్యేశ్వర శర్మ, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు, పి.పి.ఓ. నెం.3048 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4047/P2/999/2013-14, Dt.19-12-2013 నందు ఈ దిగువ తెలిపిన సవరించిన గ్రాట్యూటీ పింఛను లాభములను సిఫారసు చేసినారు.

1. సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.4,40,105/- - 4,04,448/-లు
= రూ.35,657/-లు ఒకే మొత్తముగాను

కావున, పై రివైజ్డు గ్రాట్యూటీ లాభములు శ్రీ యం.సుబ్రమణ్యేశ్వరశర్మ, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్తావన చదవడమైనది.(ఆర్.సి.సి.11-126451/2012).

19/1569- శ్రీ కె.కోటేశ్వర రావు, రిటైర్డు బిల్ కలెక్టరు, పి.పి.ఓ. నెం.3060కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ.004162 / P2 / 509 / 2013-14, తేది: 25-12-2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.3,28,478/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,175/-ల నుండి నెలకు రూ.3,270/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,905/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ కె.కోటేశ్వరరావు, రిటైర్డు బిల్ కలెక్టరునకు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్తావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-160179 / 2012)

20/1570- శ్రీ జి.నరసింహా రావు, రిటైర్డు వైర్‌మెన్, పి.పి.ఓ. నెం.3075కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ.004168 / P2 / 56 / 2013-14, తేది: 25-10-2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.4,75,138/-లు ఒకే మొత్తముగాను,

2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.11,825/-ల నుండి నెలకు రూ.4,730/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.7,095/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ జి.నరసింహా రావు, రిటైర్డు వైర్‌మెన్‌నకు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-160589 / 2012)

21/1571- ది.31-08-2012న రిటైరు అయిన శ్రీ జె.యోహాను, డ్రైవరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4142 / P2 / 1847 / 2013-14, తేది: 28-12-2013 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషను పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.5,42,441/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.13,500/-ల నుండి రూ.5,400/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.8,100/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ జె.యోహాను, రిటైర్డు డ్రైవరునకు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-146765 / 2012)

22/1572- శ్రీ యస్.బాబూరావు, పి.పి.ఓ. నెం.3084, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4185/P2/553/2013-14, తేది:29.10.2013 నందు ఈ దిగువ తెల్పిన రివైజ్డు పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పింఛను నెలకు రూ.8,770/-లు చొప్పున ది.01.07.2013 నుండి,
2. కుటుంబ పింఛను నెలకు రూ.8,770/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.30-06-2020 వరకు, ఆ తదుపరి ది.01-07-2020 నుండి నెలకు రూ.5,262/-లు చెల్లించవలయును.
3. సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.4,47,959 - రూ.4,16,180 = రూ.31,779/-
4. కమ్యుటెడ్ వాల్యూ రూ.3,52,386/-లు ఒకే మొత్తముగాను,
5. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందైతే అప్పటి నుండి తన పింఛను రూ.8,770/-ల నుండి రూ.3,508/-లు మినహాయింపుచేసిన మిగిలిన రూ.5,262/-లు చెల్లించబడును.

కావున సదరు సవరించిన పింఛను లాభములను శ్రీ యస్.బాబూరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌నకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-107473 / 2013)

23/1573- ది.31-12-2013న రిటైరు అయిన శ్రీ కె.శామ్యూల్ సునీల్, వర్క్స్ ఇన్‌స్పెక్టరు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4293 / P2 / 850 / 2013-14, dt.31-12-2013 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8804/-లు చొప్పున ది.1-1-2014 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,74,535/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.8804/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి తేది నుండి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.26-12-2020 వరకు ఆ తదుపరి ది.27-12-2020 నుండి నెలకు రూ.5,715/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ కె.శామ్యూల్ సునీల్, రిటైర్డు వర్కు ఇన్‌స్పెక్టరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-151769 / 2013)

24/1574- ది.31-08-2013న రిటైరు అయిన శ్రీ యస్.రమణారావు, వాచ్‌మెన్ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4283 / P2 / 800 / 2013-14, dt.09-12-2013 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున ది.01-09-2013 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,23,951/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛును నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.14-08-2018 వరకు ఆ తదుపరి ది.15-08-2018 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ యస్.రమణారావు, రిటైర్డు వాచ్‌మెన్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-146671 / 2013)

25/1575- ది.28-02-2008న రిటైరు అయిన శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టి.పి.ఓ. (PPO No.2361) గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2450 / P2 / 810 / 2013-14, dt.21-12-2013 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,738/-లు చొప్పున ది.01-03-2008 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.2,88,338/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛును నెలకు రూ.8,738/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సంవత్సరముల వరకు లేదా ది.03-02-2015 వరకు ఆ తదుపరి ది.04-02-2015 నుండి నెలకు రూ.5,243/-లు చొప్పున చెల్లించవలయును.

గతములో జిల్లా ఆడిట్ అధికారి, మచిలీపట్నం వారి లేఖ నెం.002450/MC/483/2008-09, తేది: 21-07-2008 ద్వారా ఆథరైజ్ చేయబడిన ప్రొవిజనల్ పింఛను (75%) రూ.6,554/-లు మినహాయించవలయును. మరియు 10% ను 5 సం.ముల వరకు (1-3-2008 నుండి 28-2-2013వరకు) మినహాయించి మిగిలిన మొత్తమును చెల్లించవలయును.

కావున, పై తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములు శ్రీ ఎ. హనుమంతరావు, రిటైర్డు టి.పి.ఓ గారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్తావన చదవడమైనది. (Rc.C11-135952 / 2008)

26/1576- శ్రీ యం.బోనయ్య, రిటైర్డు డ్రైవరు (రిటైరైన తేది: 30-06-2013) కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4291 / P2 / 848 / 2013-14, dt.30-12-2013 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున ది.01-07-2013 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,23,951/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛును నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2018 వరకు ఆ తదుపరి ది.01-07-2018 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యం. బోనయ్య, రిటైర్డు డ్రైవరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-151767 / 2013)

27/1577- ది.08-08-2012న చనిపోయిన శ్రీమతి యం.డి. షాకీరాజహాన్, గార్డినర్ వారి కుమార్తె శ్రీమతి షేక్ మహీజాబీన్ కు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004280 / P2 / 765 / 2013-14 dt.12-12-2013 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ గ్రాట్యూటీ నిర్ణయించి పంపినారు.

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.1,29,681/-లు ఒకే మొత్తముగాను,

పై గ్రాట్యూటీ పింఛను లాభములు శ్రీమతి షేక్ మహీజాబీన్, తల్లి (లేటు) యం.డి. షాకీరాజహాన్, గార్డినరుకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-148362 / 2012)

